విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల ఆదివారం 1 డిసెంబర్ 2024 పేజీలు : 6 వెల : 2.00

## తెలంగాణలోని 3.13 లక్షల రైతుల ఖాతాల్లోకి


# రుణమాఫీ నిధుల విడుదల




**మన వార్త** రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.అయితే ఈ ఏడాది మూడు విడుతల్లో 22.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ. 18 వేల కోట్లను జమ చేసింది. తాజాగా రేవంత్ సర్కార్ మహబూబ్ నగర్‌లో నిర్వహిస్తున్న రైతు పండుగ వేదిక నుంచి నాలుగో విడతల మరో 3,13,897 రైతుల ఖాతాల్లోకి రూ.2747.67 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే రాష్ట్రంలోని రైతుల కోసం రూ. 54 వేల కోట్లను ఖర్చు చేసిందని చెప్పారు. రైతుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా తమ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ రోజు నాలుగో విడత రుణమాఫీలో భాగంగా 3.13 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ. రూ.2747.67 కోట్లు విడుదల చేశామని చెప్పారు. మొత్తంగా 25 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే.. ఈ విధంగా చేసిన ప్రభుత్వం దేశ చరిత్రలోనే ఏది లేదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఇంత రుణమాఫీ చేశారా? అని ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సవాలు విసురుతున్నానని చెప్పారు. దేశంలో రైతులకు మేలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని అన్నారు. "రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర మాది.. కనీస మద్దతు ధర తీసుకొచ్చిన చరిత్ర మాది.. ఆనాడు రాజశేఖరరెడ్డి రైతులకు 9 గంటలకు నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం ద్వారా దేశంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని నిరూపించారు. రైతు బీమా తీసుకొచ్చింది.. రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ. రైతుల సంబంధించి ఏదైనా పేటెంట్ ఉందంటే.. అది కాంగ్రెస్ పార్టీదే. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదే.. ఈ విషయంలో చర్చించేందుకు ఎవరొచ్చినా మేము సిద్దంగా ఉన్నాం" అని రేవంత్ రెడ్డి అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. లక్ష వరకు రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి దానిని పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని చెప్పారు. నెలరోజుల వ్యవధిలో 22.22 లక్షల మంది రైతుల ఖాతాల్లో దాదాపు రూ. 18 వేల కోట్లను జమ చేశామని చెప్పారు. ఆధార్, రేషన్, బ్యాంకు ఖతాల్లో సమస్యల కారణంగా కొందరికి రుణమాఫీ జమ కాలేదని.. ఆ సమస్యలను పరిష్కరించి వారికి ఈరోజు రుణమాఫీ నిధులను విడుదల చేశామని తెలిపారు. ఇంకా అర్హులైన ఎవరికైనా రుణమాఫీ రాకపోతే.. వారిని గుర్తించి నిధులను జమ చేస్తామని చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగమా.. మజాకా: 2013లో ఉద్యోగంలో చేరాడు

# ఇప్పుడు ఆస్తి 100 కోట్ల రూపాయలు..!




**మన వార్త** జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న ఓ ఇరిగేషన్ ఆస్తులు రూ. 100 కోట్లకు పైమాటే! ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన ఏసీబీ ఇవాళ ఉదయం నుంచి తనిఖీలు చేపట్టింది. 20 చోట్ల ఏక కాలంతో సోదాలు నిర్వహించగా దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. 2013 లో ఉద్యోగం పొందిన ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. నీటిపారుదలశాఖలో ఏఈఈగా పనిచేస్తున్న నిఖేశ్ కుమార్ ఇంటిపై ఇవాళ ఉదయం ఏసీబీ రెయిడ్ చేసింది.ఆయన బంధువులు, స్నేహితుల ఇండ్లలోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో భారీగా వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, కేజీల కొద్ది బంగారం బయట పడినట్టు సమాచారం. అపార్టు మెంట్లు, భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దొరికినట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు అధికారులు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.


## రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను అడ్డుకోకుండా ఏం చేస్తున్నరు..!

# : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




**మన వార్త** కాకినాడ పోర్టును బియ్యం స్మగ్లింగ్‌కు హబ్‌గా మార్చారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోపించారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 51 వేల టన్నుల రేషన్ బియ్యం పట్టుకున్నామని వెల్లడించారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ రవాణా అవుతుండగా సీజ్ చేసిన 640 టన్నుల రేషన్ బియ్యాన్ని పవన్ శుక్రవారం స్వయంగా వెళ్లి పరిశీలించారు.రేషన్ బియ్యం రవాణా అవుతుంటే అడ్డుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాకినాడ పోర్టు అధికారులపై సీరియస్ అయ్యారు. అనంతరం అక్కడే ఆయన మీడియాతో మాట్లాడారు. "కాకినాడ పోర్టు రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు అడ్డాగా మారింది. బియ్యం ఎగుమతులకు కీలకమైన ఈ పోర్టుకు రోజూ వెయ్యి నుంచి 1,100 లారీలు వస్తాయి. కానీ, వాటి తనిఖీలకు కేవలం కేవలం 16 మందిని నియమించడం ఏంటి? పోర్టులో జరిగే చట్ట విరుద్ధ కార్యకలాపాలను అధికారులు ఎంత మేర అడ్డుకుంటున్నారో దీన్ని బట్టే అర్థమవుతున్నది.కాకినాడ పోర్టు అనేది అక్రమ ఎగుమతులకు, స్మగ్లింగ్ కోసం అనుమతిచ్చింది కాదు. ఇది చట్ట ప్రకారం చేసే ఎగుమతులకు మాత్రమే నిలయం మాత్రమే. గత రెండు నెలలుగా కాకినాడ పోర్టుకు రాకుండా నన్ను అడ్డుకున్నారు. మీరు వస్తే కొత్త సమస్యలు వస్తాయని చెప్పారు. కానీ, ఈ రోజు పరిస్థితిని పరిశీలించడానికి స్వయంగా వచ్చాను " అని పవన్ వివరించారు. రేషన్ బియ్యంతో పట్టుబడిన స్టెల్లా ఎల్ అనే షిప్ ను చూపెట్టమని అధికారులను అడిగితే, వారు తనను షిప్పు ఎక్కనివ్వకుండా ఏవేవో కారణాలు చెబుతూ అక్కడక్కడే తిప్పారని అధికారులపై మండిపడ్డారు. కసబ్ లాంటోడు వస్తే పరిస్థితి ఏంటి?కాకినాడ పోర్టులో అసలు సరైన భద్రతే లేదని పవన్ వెల్లడించారు. "తీర ప్రాంతంలో భద్రత లోపిస్తే చాలా ప్రమాదం. బియ్యమే ఇంత ఈజీగా అక్రమంగా రవాణా చేస్తుంటే..టెర్రరిస్టులు మాత్రం చొరబడకుండా ఎలా ఉంటారు. ఒక వేళ కసబ్ లాంటోడు వస్తే పరిస్థితి ఏంటి?'అని ప్రశ్నించారు. కాకినాడ పోర్టు పరిస్థితిని, బియ్యం అక్రమ రవాణాపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు లేఖ రాస్తానని వెల్లడించారు. కాగా, రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టమన్నారు. మొత్తం నెట్ వర్క్?ను నాశనం చేస్తామని చెప్పారు.

## తెలంగాణలో ఈసారికి పాత విధానంలోనే 'పది' పరీక్షలు



**మన వార్త** రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల్లో కీలక మార్పులు చేస్తూ గురువారం తీసుకున్న నిర్ణయంపై విద్యాశాఖ వెనక్కి తగ్గింది.అంతర్గత మార్కుల తొలగింపు ఈసారికి ఉండదని, వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచి రాత పరీక్షకు 100 మార్కులు ఇచ్చే విధానం అమల్లోకి వస్తుందని శుక్రవారం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే గత ఏడాది అమలు చేసినట్లుగానే... అంతర్గత పరీక్షలకు 20, చివరి పరీక్షకు 80 మార్కుల కేటాయింపు విధానమే ఈ సంవత్సరం కూడా అమలవుతుంది. పరీక్షలకు కేవలం మూడున్నర నెలల ముందు... కీలకమైన మార్పులు చేయడంపై విమర్శలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. అయితే గ్రేడింగ్ విధానాన్ని మాత్రం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఎత్తివేయనున్నారు. అంటే గ్రేడింగ్‌కు బదులు మార్కులు కేటాయిస్తారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## ఆర్మీ జవాన్ కు అశ్రునివాళి

# శోకసంద్రమైన దోర్నకల



**మన వార్త** గత 11 ఏండ్లుగా దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ రక్షణలో నిమగ్నమైన కొదిరిపాక సతీష్ (34) గుండెపోటు గురై బుధవారం పశ్చిమ బెంగాల్ బాగ్ డోగ్రా ఆర్మీ ఆసుపత్రిలో మృతి చెందాడు.శనివారం దోర్నకల్ లో ఆయన స్వగృహానికి ఆర్మీ అధికారులు భౌతికకాయాన్ని మోసుకొచ్చి ఇంటి ముందు వేదికపై ఉంచగా తల్లి ఎల్లాబాయి, సోదరుడు వెంకటేష్, భార్య లక్ష్మి గుండెలవిసేలా రోదించారు. అనంతరం అశేష జనవాహిని మధ్య ఇంటి నుంచి అంతిమయాత్రగా వెళ్లి స్మశాన వాటికలో ఆర్మీ అధికారి సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత ఎమ్మెల్సీ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు జాతీయ జెండాలు చేతబుని పుష్ప వర్షం కురిపించి, కన్నీటి నివాళులర్పించారు. అమరుడా సతీష్ మళ్లీ పుడతావా అంటూ దుఃఖించారు. నేలరాలిన పువ్వా.. నువ్వు మళ్లీ పుయలేవా.. ఏ దారిన వస్తావో సతీష్.. పాటలతో బరువెక్కిన హృదయాలతో చెమర్చిన కళ్ళతో వీడ్కోలు పలికారు. అశేష జనవాహిని నడుమ అంతిమయాత్ర ముగిసింది.

## హుజూర్ నగర్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి



**-నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మాత్యులు-నలమాద ఉత్తంకుమార్ రెడ్డి...**

**హుజూర్ నగర్ నవంబర్ 30: ( మన వార్త**

హుజూర్ నగర్ సమగ్ర అభివృద్ధి కొరకు ఈరోజు హైదరాబాద్ లోని ఉత్తంకుమార్ రెడ్డి నివాసంలో హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కలిసిన నేపథ్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించారు.హుజూర్ నగర్ లోకల్ లో ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి అని కోర్టు వివాదంలో ఉన్నటువంటి ఇండ్ల యజమానులను పిలిపించి వారితో మాట్లాడి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చూడాలనిఅదేవిధంగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కొరకు 28 వార్డులలో ప్రణాళికలు తయారు చేయాలని, మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల విషయంలో ఎటువంటి బేషజాలకు పోకుండా అభివృద్ధి విషయంలో అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, రాష్ట్రంలోనే హుజూర్ నగర్ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 19 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వల్లపుదాస్ కృష్ణ గౌడ్ ,25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సులువ చంద్రశేఖర్, యువ నాయకులు పార సాయి నాయుడు,రాజా తదితరులు పాల్గొన్నారు.

## మాలల్లారా మేలుకోండి రండి తరలిరండి మాలల్లారా



**-నువ్వు పాల్గొనకపోతే నీ బానినత్వానికి నువ్వే కారణం..**

**హుజూర్ నగర్ నవంబర్ 30 మన వార్త**

హుజూర్ నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామం మాలపల్లి రామాలయం దగ్గర ఎస్సీవ్యతిరేక వర్గీకరణ పోరాట సమితి హుజూర్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన గ్రామ పెద్దల సహకారంతో,విద్యార్థులు ఉద్యోగులు మహిళలు కుల పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ మన రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను కాలరాస్తు మన జాతిని అణిచివేసే ప్రయత్నాలను అణచివేసే కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 1 హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన సభలో పాల్గొని మాలల సత్తా చాటాలని పిలుపునివ్వడంతో గ్రామ ప్రజలంతా మీతోనే మేము అంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం మన బాధ్యత అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నకోకన్వీనర్ గొట్టిముక్కల రాములు,బొలెద్దు అరుణ్, గరిడేపల్లి మండలం నాయకులు వనపట్ల రమేష్, కామల్ల అంతోని,కందుల జానయ్య,కిరణ్,లక్కమల్ల చిన్నబాబు, గొబ్బి రాము, ఇట్టి మల్ల వినోద్, మాదుగుల దశరథ్, గొట్టుముక్కల అశోక్, కల్మలచెరువు గ్రామ పెద్దలు తుమ్మ కొమ్మ మట్టయ్య,దాసరి వెంకటయ్య, బెజ్జ వెంకన్న,మీసాల యోహాను, బెజ్జం పిచ్చయ్య, దాసరి మురళి మీసాల వెంకన్న మీసాల లక్ష్మీనారాయణ మీసాల రాంబాబు మీసాల ప్రభాకర్ మీసాల నాగేష్ జాగటి సుధాకర్ దాసరి శ్రీను సప్పిడి రాంబాబు మీసాల వెంకటేష్ సప్పిడి రాంబాబు మీసాల చిన్నమంటయా? బిల్లా కాషాయ బిల్లా రాంబాబు గోలి మురళి దోమల సైదులు రవ్వ నరసయ్య బిల్లా రాములు జిల్లా సైదులు మద్దూరు సైదులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## భక్త మార్కండేయ దేవాలయంలో సౌందర్యలహరి శిక్షణా తరగతులు



**జగిత్యాల ,నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి సాకేత)**

కార్తీక మాసం చివరి రోజయిన ఈరోజు సర్వ దేవతలకు నిలయమైన శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో సౌందర్యలహరి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న, గంప రజని, నార్ల రజని, రాధ, వందలాదిమంది మహిళలను, సమీకరించి సౌందర్య లహరి పఠనం నేర్పిస్తున్నారు. ఈ రోజు మహిళలు భజనలు,సౌందర్యలహరి, శ్లోక పఠనం, ఆటపాటల తో అలరించారు. అనంతరం అతిథులందరికీ కార్తీక మాస భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో గంప రజిని, నార్ల రజిని, రాధా , సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించాలి



**-మెప్మా మిడ్డి మిల్స్ఆశ వర్కర్స్ అంగన్వాడీలను...**

**హుజూర్ నగర్ నవంబర్ 30 మనవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులైన మెప్మా మిడ్డీ మిల్స్ ఆశా వర్కర్స్ అంగన్వాడీలు ఇతర ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరిన టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోజుపతి కోరారు.హుజూర్ నగర్ నియోజకవర్గస్థాయి వివిధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రోషపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ టికెట్ తో పాటు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీపై ఫ్రీ కరెంట్ ఇవ్వటం మంచిదే దీంతోపాటు రైతులని కూడా ఆదుకొని మంచి పని చేస్తుంది. దీన్ని అభినందించాల్సిందే దీంతోపాటు ఈ మహిళా కార్మికులను పర్మినెంట్ చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్రంలో మెప్మానా కార్మికులకు ఆరు నెలల నుంచి జీతం రాక కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని దక్షిణమే వారు వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం హరిజన గిరిజనులకు కుటుంబానికి మూడు ఎకరాలు భూమి ఇస్తానని మాట తప్పి ప్రభుత్వం పడిపోయినది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లని పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల మెప్పు పొందాలని లేనియెడల వచ్చే స్తానికి సంస్థ ఎన్నికల్లో మహిళా శక్తి చూడాల్సిన వస్తుందనిఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకుడు గుండెబోయిన ఎంకన్న మంగమ్మ కోటమ్మ చంద్రకళ పద్మ తులసి వరలక్ష్మి శాంత సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి



**జగిత్యాల,నవంబర్ 30 (మనవార్త ప్రతినిధి సాకేత)**

మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాటివిటీ , కముటేషన్ ,జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్ , సంపాదిత సెలవుల పేమెంట్స్ కొరకు నెలల తరబడి వేచి చూడవలసి వస్తుంది అని వెంటనే చెల్లించాలని పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, ఎల్లాల అమర్నాథ్ రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కొడిమ్యాల లో పనిచేస్తున్న నరేందర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ గారి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ "ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని వారి కోరారు 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు .ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెడతాయని " అన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి విధి నిర్వహణలో ఎంతోమంది పేద విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి వారి భవిష్యత్తును తీర్చి దిద్దారు అని , నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయేంద్ర ,మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ ప్రధానోపాధ్యాయులు మల్లేశం అనుపమ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజ మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీ ఆరాధినం దీక్షతో తెలంగాణ రాలేదు



**-గద్దర్ అభిమానుల సంఘం....**

**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1400 మంది అమర వీరుల అమూల్యమైన ప్రాణాలు బలిగొని,తెలంగాణ దీక్షా దివాస్ ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గు చేటు.కేసీఆర్ దీక్షలు చేసి,మరొక వైపు పెరుగు అన్నం తింటూ,మరొక వైపు ఫ్లూడ్స్ ఎక్కిచుకుంటూ దొంగ దీక్షలుచేసి,నిమ్స్ లో 10 మందితో మాయమాటలు చెప్పి నిమ్మరసం తీసుకున్నావు.1400మంది చావులకుకారణమైనావు.నీదొంగ దీక్ష చూసిన ప్రజా గాయకుడు గద్దర్ కౌంటర్ గా తెలంగాణ ఉద్యమం గురించిఅమరుల త్యాగల గురించి,నీదొంగ దిక్షా గురించి టీవిలల్లో మాట్లాడిన తర్వాత,అది చుసినఉస్మానియా విద్యార్థులు ఉప్పెన వలే లేచివచ్చి ఉద్యమాన్ని ఉదృ తం చేసిన సంగతి ఈరాష్ట్ర ప్రజలందరికి తెలిసిన విషయమే.నీ ఆరాధినం దీక్షతో తెలంగాణ రాలేదు. విద్యార్థి,విద్యార్థిని,నిరుద్యోగ,పోలీస్,అమరవీరులనెత్తురు దారపోస్తే తెలంగాణ వచ్చింది.ఎంతో మంది కళాకారులు గద్దర్ నాయకత్వంలో పల్లె పల్లెకు ఊరు ఊరుకు,కాళ్లకు బలుపామ్ కట్టుకొని తిరిగితే,5 ఏండ్ల పిల్లల నుండి 90 ఏండ్ల ముసలి వాండ్ల వరకు తమ పాటల ద్వారా చైతన్యం చేసిన కళాకారుల ద్వారా వచ్చింది.అందుకే "గద్దర్ ని రోడ్ల పై తిరిగేతోడు చెప్పితే అయితదా ?"అనిసబోదించాడు.అందు కే 10 సం"ల నుండి గద్దర్ చనిపోయేవర కు అప్పాయింట్ మెంట్ ఇవ్వలేదు, ఒక వినతి పత్రం అధికార్లకు ఇస్తానన్న ఇవ్వ నివ్వలేదు.దహన సంస్కారాలకు మాత్రము వచ్చాడు.ఇది1400 మంది అమరత్వంతోని వచ్చిన తెలంగాణ, బడుగు బలహీన వర్గాల,ఆదివాసుల,సబ్బాండ కులాల,కళా కారులతో,మాత్రమే వచ్చిన తెలంగాణ. గద్దర్ అభిమానుల సంఘం.జజ్జనక కళా మండలి.అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి.తెలంగాణ అం బేద్కర్ యువజన సంఘం. సి ఎల్.యాదగిరి అన్నారు.

## నూకలమర్రి గ్రామంలో రైతులు ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు..



**-సీఎం రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం..**

**వేములవాడ, నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు అనంతరం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారు,వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11కె.వి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు.సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలోకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మాజీ ఎంపిటిసి శంకరవ్వ రాములు. శాఖ అధ్యక్షుడు పాలకుర్తి పరశురాం వంగపెల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్. రాజు సంజీవ్ ,సంపత్ , మల్లయ్య,శంకరయ్య రణధీర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్య మానేరు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి..



**-కారిడార్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...**

**-బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్..**

**వేములవాడ, నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో మధ్య మానేరు భూములు కోల్పోయిన,రైతులకు, మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఇక్కడ ఈ ప్రాంతంలో కారిడార్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానాలో భాగంగా హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తిగా వస్తున్న సందర్భంలో ఇప్పటికీ ఆ కారిడార్ కు సంబంధించిన విధి విధానాలు, రూపకల్పన చర్యలో భాగంగా ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ఎక్కడ కనబడడం లేదు, మరి మధ్య మానేరు భూములు ఇచ్చి, సర్వం కోల్పోయి ఉపాధి లేక ఎప్పుడు పని దొరుకుతుందో తెలియని అయోమయ స్థితిలో అక్కడి ప్రజానీకం, అలాగే చదువుకున్న యువకులకు ఉపాధి లేక చదివిన చదువుకు అర్థం లేక కూలినాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మరి ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మధ్యం మానేరు నిర్వహిస్తులకు అండగా నిలబడి కారిడార్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే మద్య మానేరు నిర్వశితులలో ఇల్లు లేని వారిని గుర్తించి పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మండల సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు మద్య మానేరు నిర్వాసితులు సింగిరెడ్డి శంకర్, కడదుల రవి, అనుముల రవి, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి చీఫ్ పి.మధుసూదన్‌రెడ్డి కి వినతి పత్రం అందచేసిన

**-మర్రి రాజశేఖర్ రెడ్డి..**



**మల్కాజ్ గిరి నవంబర్ 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజిగిరి నియోజకవర్గంలోని వాజ్‌పేయి నగర్‌లో రైల్వే క్రాసింగ్ వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మర్రి రాజశేఖర్‌రెడ్డి సీరియస్‌గా స్పందించారు. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ (ఆర్‌అండ్‌బీ) ఇంజనీర్ ఇన్ చీఫ్ పి.మధుసూదన్‌రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వాజ్‌పేయి నగర్‌లోని రైల్వే గేట్‌ను తరచుగా మరియు ఎక్కువసేపు మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రైళ్ల శాశ్వత సర్వీసులో ఉండడంతో రోడ్డు ప్రయాణం పూర్తిగా నిలిచిపోయింది.ప్రతిపాదిత రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) నిర్మాణాన్ని ప్రజలు తమ సమస్యలపై అనేక సార్లు వినతి పత్రాలు సమర్పిస్తున్నందున త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ మల్కాజిగిరి పౌరులకు రద్దీ సమస్యలను తగ్గించడమే కాకుండా, రోజువారీ ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని నమ్ముతారు.ఆర్‌అండ్‌బీ, మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి తక్షణమే చర్యలు తీసుకోవాలని,ప్రజల ప్రయాణ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ ఆర్‌యూబీ ప్రాజెక్టు సకాలంలో పూర్తయితే వాజ్‌పేయి నగర్ పరిసర ప్రాంతాల ప్రజల రోజువారీ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యేతో పాటు మాజీ యం. బి. సి.కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండగ కాదు రైతు దండగ చేస్తున్న రేవంత్ రెడ్డి



**నవంబర్ 30 మన వార్త ప్రతినిధి** రైతు దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తూ రైతులకు నయా పైసా న్యాయం చేయకుండా రైతు పండగ చేయడం హాస్యాస్పదంగా ఉందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. రేవంత్ సర్కార్ రైతుల కోసం చేస్తుంది రైతు పండగ కాదని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే దండగాని మండిపడ్డారు. రైతు పండగ కోసం రైతులు ఎవ్వరూ రావడానికి ఇష్టపడట్లేదని తమను నమ్మించి నట్టేట ముంచిన రేవంత్ సర్కార్ పై దుమ్మెత్తి పోస్తున్నారని ధ్వజమెత్తారు.కడ్తాల్ మండల కేంద్రంలో రుణమాఫీ కానీ రైతులతో సెల్ఫీలు దిగి రేవంత్ సర్కార్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలిపారు. రైతులకు రుణమాఫీ కాలేదని, రెండు పంటలు పండించిన ఇంతవరకు రైతుబంధు రాలేదని మండిపడ్డారు.దీనికి తోడు పాడి రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ బ్రోకర్ మాటలేనని అధికారంలో వచ్చినంక కూడా అదే బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. పండగ రాకముందే పండగ చేసుకోవడం కాదని రైతులకు ఏమిచ్చినవో చెప్పి తర్వాత పండగ చేసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో తాము దిగిన సెల్ఫీలను చూసి అయినా రేవంత్ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సూచించారు. రైతు పండగ కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు ఎవరు రావడానికి సుగుముఖంగా లేరని రైతు పండుగకు రావాలని ఏవోలు రైతులను బతిమిలాడుకుంటున్నారని తెలిపారు. అది కెసిఆర్ అధికారంలో ఉండంగా రైతులకు ఒక్క పిలుపు ఇస్తే లక్షలాది సంఖ్యలు వచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి సులోచన సాయిలు భాగ్యమ్మ జంగయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ అశోక్ మహేష్ రామచంద్రయ్య రవి శ్రీను కుమార్ జంగయ్య హంజాద్ మోబిన్ చందు శ్రీశైలం జగన్ సక్రు నరేష్ యాదయ్య రాములు శ్రీశైలం రామచంద్రి కృష్ణ శ్రీకాంత్ అంజి సుదర్శనమ్మ ఎల్లయ్య గౌరమ్మ మల్లయ్య దేవుల పుల్లయ్య నాయకులు తదితరులు రైతులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్



**–సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం..**

**మేడ్చల్ జిల్లా నవంబర్ 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మేడ్చల్ జిల్లా కు కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్కూలు జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు..మేయర్ శాంతి కోటేష్ గౌడ్. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్స్ కి పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి.మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి.మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.జవహర్ నగర్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మరియు కార్పొరేటర్లు రాజ్ కుమార్ .శారద మనోధర్ రెడ్డి. పల్లపు రవి .కుతాడి సాయి. కుతాడు శ్రీకాంత్. ప్రేమల శ్రీనివాస్. గొడుగువేణు .జమాల్పూర్ నవీన్. కృష్ణ గౌడ్. లావణ్య సతీష్ గౌడ్.వెంకటేష్ గౌడ్.కోఆప్షన్ శ్వేతా ముఖేష్.సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ సదానందం యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సమీక్షా సమావేశం



**గజ్వేల్ నవంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** తెలంగాణ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనితీరు బాగుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ అన్నారు శనివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గౌరారం లో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసాని వీరేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నుండి అతి చిన్న వయసులోనే జిల్లా నుండీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివకుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ అభినందించారు.సిద్దిపేట జిల్లా హైదరాబాద్ తర్వాత ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయడానికి అనుకూలమైన ప్రాంతమని అన్నారు.తద్వారా 365 రోజులు కబడ్డీ క్రిడాకారులకు క్యాంపు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని క్రీడాకారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అంతేకాకుండా అసోసియేషన్ నుండీ నాణ్యమైన నైపుణ్యం గల కబడ్డీ క్రీడాకారులను తయారుచేసి వచ్చే ప్రో కబడ్డీ లో అసోసియేషన్ నుంచి 20 మందికి తగ్గకుండా క్రీడాకారులను తయారు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మొట్టమొదటిసారిగా జిల్లాకి వచ్చిన రాష్ట్ర అధ్యక్షుని సిద్దిపేట జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణ, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు,ప్రేమ్ నారాయణ, జాయింట్ సెక్రటరీ మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో బిజెపి ఓబీసీ మోర్చా వర్క్ షాప్ విజయవంతం



**–బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం – బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్**

**గజ్వేల్ నవంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బిజెపి ఓబీసీ వర్క్ షాప్, సిద్దిపేట జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మోడీ నాయకత్వంలో భారతదేశం అగ్రగామిగా రూపొందుతుందని బిజెపి సభ్యత్వ నమోదు అన్ని పార్టీలకంటే భిన్నంగా ఉంటుందని అత్యధిక సభ్యత్వనమోదు బిజెపికే దక్కుతుందని , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపొందడానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని, సూచించారు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో వైఫల్యం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వెంకటరమణ, గజ్వేల్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరి శంకర్, రాగుల కిరణ్ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, రమేష్ గౌడ్, రవి కురుమ, నాగు ముదిరాజ్, పంజాల అశోక్ గౌడ్, నాయిని సందీప్, అయిల మహేందర్, భాగ్యమ్మ, మమత, బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన కొత్తగూడెం ఎం.ఎల్.ఎ కూనంనేని సాంబశివరావు



**భద్రాది కొత్తగూడెం జిల్లా (నవంబర్ 30 మన వార్తా ప్రతినిధి)** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలం లోని రేగళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరరావు చేతుల మీదుగా ప్రారంబించటం జరిగినది. ఈ సందర్బంగా ఎం.ఎల్.ఎ మాట్లాడతూ, రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తూన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు, రైతు పండుగ సందర్బంగా రైతులకు శూభాకాంక్షలు తెలియజేసారు,అలాగే ప్రభుత్వ మద్దతు దర " ఏ " గ్రేడ్ కు రూ. 2320/– అలాగే " సి" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ.2300/– లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/– క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగత్రలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు కూడ సిబ్బందికి సహకారించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఏవోరాకేష్, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, కంటెం సత్యనారాయణ, లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సై రమణ రెడ్డి, టిపిసిసిసభ్యులు నాగ సీతరాములు, ఏ ఈ ఓ లత, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, లక్ష్మీదేవిపల్లి మండల మాజీ ఎంపీపీ భూక్యా సోనా, మాజీ జడ్పిటిసి బాధావత్ రాంకోటి, తూము చౌదరి, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు దేవరగట్ల రాంబాబు, దేవరగట్ల శేషగిరి రావు, దీటి లక్ష్మిపతి, కోళ్ల రాంబాబు, ధారావత్ లక్ష్మా, భూక్య బాలకృష్ణ, తదితర రైతులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు బాలు భద్రరావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనసభ్యులు



**భద్రాది కొత్తగూడెంజిల్లా (నవంబర్ 30 మన వార్తా ప్రతినిధి)** సుజాతనగర్ మండలం నాయకులు గూడెం గ్రామం లో బాలు బద్దరావు కాంగ్రెస్ నాయకుడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ రా%య%ష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కుమార్ హనుమంతరావు కుమారు కుమారు కృష్ణ బాల రామయ్య దండు సురేష్ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఆదివారం జరగబోయే మాలల సింహ గర్జనలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పోస్టర్ విడుదల



**సైదాపూర్ :–నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** డిసెంబరు 1 న హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్లో జరగనున్న మాలల సింహగర్జనకి సైదాపూర్ మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని శనివారం రోజు గొల్లగూడెం గ్రామంలో మాల సంఘం నాయకులు సింహ గర్జన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వీటిని తిప్పుకొట్టడానికి మాల లందరూ ఒకే తాటిపై ఉండి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు అన్నారు. ఆదివారం జరగబోయే కార్యక్రమంలో మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు బొల్లుమల్ల చందు, రవి, పద్మయ, కె. రాజు , రుషేందర్, బాబు, రాజు, నవీన్ , మల్లేష్ , దినేష్ , వెంకటేష్ , మధు , ఆనంద్ , స్వామి , సిద్దు , నరేష్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం ను పర్యవేక్షించిన మండల విద్యాధికారి



**సైదాపూర్ :– నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** ఈ మధ్యకాలంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా సైదాపూర్ మండలం విద్యాధికారి కే . శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు. ఇందులో భాగంగానే సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో ని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల తల్లితండ్రులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత పదవులలో నిలపాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు , విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి, పరిశుభ్రత పాటించాలని లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్. ప్రభాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య...



**ఇల్లంతకుంట నవంబర్: 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జవారిపేట గ్రామానికి చెందిన కోమటి నాగరాజు 45 సంవత్సరాలు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడికి భార్య ఒక కొడుకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.మృతుడి భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం నాగరాజు తన గ్రామంలో తనకున్న వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ కొన్ని రోజులుగా జీవనం కొనసాగిస్తున్నారు,ఈ క్రమంలో పెద్దకూతురు వివాహానికి అప్పులు అయినాయి అని,వ్యవసాయంలో ఆశించినంత లాభాలు రాలేక అప్పులు పెరిగిపోవడంతో అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని చాలాసార్లు తన భార్యతో చెప్పుకుంటూ బాధ పడేవాడని ఈ అప్పులు తీరకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తట్టుకోలేక తను వ్యవసాయ పొలంలో నే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు.ప్రభుత్వం మానవ దృక్పథంతో ఆలోచించి తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకుంటుంది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడి భార్య కోమటి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించమని తెలిపినారు.

# మలిదశ ఉద్యమకారుడు బిజెపిలో చేరిక..



**మల్కాజిగిరి జిల్లా నవంబర్ 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు,23వ వార్డు వనపర్తి టౌన్ కౌన్సిలర్ అభ్యర్థి ఉందే కోటి కౌసల్య నాంపల్లి బిజెపి పార్టీ ఆఫీస్ లో బిజెపి పార్టీలో చేరడం జరిగింది.జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ చేతుల మీదుగా బిజెపిలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి రామన్ గౌడ్,నాగరాజు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు




**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.....**

**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, సేవాపురస్కార్ అవార్డు గ్రహీత వొడ్యాల వేణు జన్మదిన వేడుకలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి ముందు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి అన్నార్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు కేకు పంపిణీ చేయడం జరిగిందని, ఎంతో మంది దాతల ద్వారా పేదల, అన్నార్తుల అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందేలా కృషి చేస్తున్నారని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ అన్నారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజు, చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కానిస్టేబుల్స్ నియామకం



**జగిత్యాల నవంబర్ 30 (మన వార్తా ప్రతినిధి సాకేత)** కొత్తగా నియామక మైన కానిస్టేబుల్ లను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నియమిస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# స్కూళ్లను తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**శాయంపేట మన వార్త (నవంబర్ 30)** భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి శనివారం శాయంపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే, పెద్ద కోడే పాక పాఠశాలను సందర్శించారు. హాస్టల్లో విద్యార్థులకు టాయిలెట్స్ డోర్స్ సరిగా లేవని, భోజనం ఉడకకపోవడంతో, ముదిరిన కూరగాయలను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎం జె పి లోని భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల తరగతి గదులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సంక్షేమ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థకు గురై చనిపోతున్నారని తెలిపారు.హాస్టల్లో కొత్త బియ్యం కాకుండా పాత బియ్యాన్ని అందించాలని కోరారు. చలికాలంలో అందించవలసిన దుప్పట్లను అందించలేదని ఆరోపించారు. స్నానం చేయడానికి వేడి నీళ్లు కూడా విద్యార్థులకు అందుబాటులో లేదని అన్నారు. హాస్టల్స్ సమస్యల మీద వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఏడు రోజులపాటు సంక్షేమ హాస్టలను సందర్శించి అక్కడ జరిగే లోటుపాట్లను సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. హాస్టల్లో జరిగే పొరపాట్లను సవరించుకోవాలే తప్ప ప్రతిపక్షాలపై దాడికి దిగడం సరైంది కాదని అన్నారు. మంత్రి సీతక్క ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై చేసిన ఆరోపణలు విడ్డూరమైనవని అన్నారు. ఆయన సంక్షేమ హాస్టల్స్ ను గాడిన పెట్టి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వహించారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై విమర్శలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న అందరూ బాగుండాలనే సదుద్దేశంతో పని చేయాలని అన్నారు. తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు హాస్టల్లో రాత్రిపూట నిద్రించి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించినట్లు తెలిపారు. అదేవిధంగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు హాస్టల్స్ ను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, గోవిందపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నాయకులు గంట శ్యామ్ సుందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, గడిపే విజయ్, కొమ్ముల శివ, అమ్మ అశోక్, గణేష్, కరుణ్ బాబు, సంతు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను మూసి వేయిస్తాం...




**శాయంపేట మన వార్త (నవంబర్ 30)**మండలంలోని పత్తిపాక గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి ఆధ్వర్యంలో హరిజనవాడలో ప్రతి నెల చివరి వారంలో జరిగే పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు తెలుసుకొని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడంలో పౌరహక్కుల సదస్సు ముఖ్య ఉద్దేశమని ప్రభావతి అన్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని, వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బెల్ట్ షాపులు, గుడుంబా వల్ల యువత బానిసలుగా మారి తమ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని యువత సభ దృష్టి తీసుకురాగా ఎస్ఐ ప్రమోద్ కుమార్ బెల్ట్ షాపులను మూసి వేయిస్తామని, గుడుంబాను నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్ల సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఎంపీడీవో ఫణీంద్ర తెలిపారు. అనంతరం అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య ఎంపీడీవోను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ బిక్షపతి, ఆర్ఐ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపి, ఎమ్మెల్యే



**జహీరాబాద్, నవంబర్ 30 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండల పరిది ప్యారవరం (ప్యాలవరం) గ్రామ వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు లు శంకుస్థాపన పనులను చేపట్టారు. పంచాయతీరాజ్ శాఖ నిధులతో చేపట్టే ఈ బ్రిడ్జి నిర్మాణం పనుల శిలా పలకాన్ని ఎంపి, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి ఏ చంద్రశేఖర్, నాయకులు ఉజ్వల్ రెడ్డి, తన్వీర్, హన్మంత్ రావు పాటిల్, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం




**–బిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు..**

**గజ్వేల్ నవంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** శనివారం నాడు గజ్వేల్ మండలం బేజుగమ గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచోద్యమాన్ని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వహించారు,ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అన్నారు, భారత రాజ్యాంగం ద్వారానే అన్ని కుల వర్గాలకి రాజకీయ రంగంలో ఆమోదించారన్నారు. తెలంగాణ రెండవ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు 6 గ్యారంటీ తుంగలో తొక్కేసిందన్నారు, అణగారిన వర్గాల బహుజన పిల్లలు ఎస్సీ,బీసీ హాస్టల్ చదువుతున్న విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే ఇబ్బందులకు గురవుతుందన్నారు,చనిపోయిన విద్యార్థుల మరణాన్ని పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు, తెలంగాణ గురుకుల హాస్టల్స్ లో ఉండాల్సిన వసతులు కనీసం లేవన్నారు, మీ ప్రభుత్వం ఏర్పాటు ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ద్వారా అయినా ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని దళిత బహుజన ఫ్రంట్ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం గత 1316 రోజులుగా అన్నార్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం



**–మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.....**

**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1316 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వొడ్యాల వేణు హరిత దంపతులు, అమావాస్య సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో కరీంనగర్ నుండి పాత రాదాకిషన్ పావని దంపతులు, అమెరికా నుండి గుప్తదాత, జగిత్యాల నుండి రుద్రంగి రాఘవేంద్ర శర్మ సుచిత్ర దంపతులు జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని అలాగే మీ ఇంట్లో గాని, ఫంక్షన్ హాల్లో గాని తినే ఆహార పదార్థాలు మిగిలితే ట్రస్టు సభ్యులకు సమాచారం అందిస్తే వారు పేదలకు అన్నార్తులకు పంచిపెట్టడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,వొడ్యాల వేణు, చల్లా సత్తయ్య, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొలుగో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 ( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామం పెద్ద తండా వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పా ష పిఎసిఎస్ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు మాజీ ఎంపీపీ భూక్య సోని లక్ష్మీదేవి పల్లి మండలం కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ దేవరగట్ల రాంబాబు లక్ష్మీపతి గారు మిర్యాల రాము గారు పలువురు అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ విజయవంతం




గండిడ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. గండిడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేశామని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగానికి మంత్రిని కేటాయించడం లో సిగ్గుచేటని వారు అన్నారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు, కానీ విద్యారంగానికి మంత్రి లేరని వారు ఆరోపించారు. చాలామంది విద్యార్థులు ఈమధ్య కాలంలో చదువుకోవడానికి బడుగు బలహీన వర్గానికి చెందిన వారు పాఠశాలకు చదువుకోవడానికి వస్తున్నారు, వారికి సరైన భోజనం అందించకుండా తీవ్ర ఇబ్బంది పెడుతుందని అన్నారు. సన్న బియ్యం ప్రతి పాఠశాలకు మరియు గురుకులాలకు, కేజీబీవీలకు, ఇస్తున్నామని మాయమాటలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం ఎలాంటి పరిస్థితి కనబడటం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారు హెచ్చరించారు. లేనిచో ఎమ్మెల్యేలను, మంత్రులను, రోడ్లపై అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, తిరుపతి, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మూడు రోజులు ఓ మోస్తరు వర్షాలు.. పలు జిల్లాలకు హెచ్చరికలు..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 మన వార్త ప్రతినిధి )** హైదరాబాద్: రాష్ట్రంలో శని, ఆది, సోమ వారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ సూచించింది.శనివారం ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయి. ఆది, సోమవారాల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడనున్నాయి. ఈ జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో వార్నింగ్ జారీ చేసింది...

# మండల కార్యదర్శిగా వీర రమేష్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక మహాసభలో పలు తీర్మానాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 30 (మనవార్త ప్రతినిధి )** సుజాతనగర్ సిపిఎం మండల మూడో మహాసభ వేపలగడ్డ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్, కామ్రేడ్ గుగులోత్ ధర్మ ప్రాంగణంలో జరిగింది ఈ మహాసభలో రానున్న మూడు సంవత్సరాల కాలంలో సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగభూపాలెం ప్రాజెక్టుగా అను సంధానం చేయాలని మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని 30 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పదకొండు అమలయ్యాల పోరాటం చేయాలని రైతు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని. సుజాతనగర్ మండల కేంద్రంలో సులభ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని. కోరుతూ పలు తీర్మానాలు మహాసభలో చేసినారు ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శిగా వీర్ల రమేష్ మూడోసారి ఎన్నికైనడు రమేష్ తో పాటు మరో 21 మంది కమిటీ సభ్యులుగా మహాసభ ఎన్నికైన కమిటీ సభ్యులుగా కాట్రాల తిరుపతిరావు. బచ్చల కూర శ్రీనివాస్, గుని నాగచందర్,కొండ కృష్ణ గండమల భాస్కరరావు, బానోత్ కుమారి,నర్రా శివరామకృష్ణ, చప్పిడి వెంకటేశ్వర్లు,నల్లగోపు పుల్లయ్య, బాలు వెంకటేశ్వర్లు, వీర్ల సత్యం, భూక్య శంకర్, మద్దెల శ్రీలక్ష్మి, బాణోత్ వీరు, మద్దెబోయిన గోవర్ధన్, ఉడుగుల శ్రీకాంత్,బాణోత్ జ్యోదిరామ్,సోలం నాగరత్తమ్మ,వీర్ల మల్లేష్, మురిపిటి నగేష్, గుగులోత్ జగన్, తదితరులు కమిటీగా ఎన్నికైనారు.

# డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్యకు పదవి విరమణ శుభాకాంక్షలు




**–మాధవరం కృష్ణారావు....**

**కూకట్పల్లి ,నవంబర్30(మన వార్త ప్రతినిధి రమేష్)** కూకట్పల్లి నియోజకవర్గం కూకట్పల్లి డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన కృష్ణయ్య పదవి విరమణ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్ పల్లి సర్కిల్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడే తీర్చే విధంగా పనిచేశారని అన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు బాబురావు తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు హై మాస్ లైట్లు వితరణ...



**ఇల్లంతకుంట నవంబర్: 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో క్రీడాకారులు గత కొంత కాలంగా గ్రామం లోని హైస్కూల్లో వాలీబాల్ కోర్ట్ వద్ద లైట్లు లేక యూత్ క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నామని. తాజా మాజీ ఎంపీటీసీ కాత సుమలత-మల్లేశం,కి విచారణ చేయగానే వెంటనే స్పందించి తన స్వంత ఖర్చుతో,10 వేల విలువగల నాలుగు హై మాస్ లైట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్,డిష్ రవి,మాజీ వార్డ్ మెంబర్ గూడ బాబు,పాల కేంద్రం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,మహేష్,జనగామ అంజి,సాయి కొండ,హరిశేత్, లింగపేలి శ్రీను,ఆకుల శ్రీనివాస్, ఎండి అబ్బులు,రొండ్ల శివ,అఖిల్ మాసం రోహిత్,సృజన్ మొండయ్య,మాసం లింగం,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా దాడులలో ముగ్గురి అరెస్ట్ ఆటో స్వాధీనం



**శాయంపేట మనవార్త (నవంబర్ 30)**పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలో శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామంలో గుడుంబా స్తావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా తయారుచేసి అమ్ముతున్న కడెం రాజమ్మ రాజయ్య, ఒంటిరు కొమురమ్మ పోచయ్య లను అరెస్ట్ చేసి (40)లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. గట్లకనపర్తి గ్రామంలో ఆటోలో రవాణా అవుతున్న సమాచారం మేరకు రూట్ వాచ్ చేసి (20)లీటర్లు గుడుంబా ను, ఆటో ను స్వాధీనం చేసుకొని దుస్సా నాగరాజు రాజయ్య మందరిపేట అనే వ్యక్తి ని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ దాడులలో వై. జ్యోతి,. డి. సులోచన. లక్ష్మణ చారి,. విజయకుమార్. అఖిల్, కుమార్, కాన్స్టేబుల్
పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వెంకట్..



**-సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కోసం కొట్లాట కాదు...**

**-మెడికల్ కళాశాల ఏర్పాటుకు పోటీపడడండి...**

**జమ్మికుంట, నవంబర్ 30( మన వార్త):**

గుండె వైద్య నిపుణులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండాలని సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సామాజిక కార్యకర్త, జెన్ ప్యాక్ట్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఆసుపత్రిలో మౌలిక వసతులు, వైద్య సేవలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వైద్య సమస్యలు ఉన్నాయని తెలవడంతో ఆసుపత్రిని సందర్శించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో పరిసరాలు పరిశుభ్రంగా వున్నా మౌలిక వసతులు లోపించాయని తెలిపారు. విద్యా, వైద్య, ఉపాధి అవసరమైతేనే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో గుండె నొప్పితో చాలామంది మృత్యువాత పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె వైద్యనిపులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల అధికార పార్టీ సీనియర్ నాయకుడు సమ్మిరెడ్డి,అదేవిదంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కోసం కొట్టుకోవడం సరికాదు,హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కళాశాల కంపెనీ ఏర్పాటు కోసం చొరవ తీసుకొవాలని అన్నారు. సమర్థవంతమైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబులకు మెడికల్ కళాశాల విషయమై ఎందుకు వినతిపత్రాలు అందించడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్ హనుమకొండ జిల్లాల మధ్య ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గ ఎందుకు అభివృద్ధి చెందడం లేదని ప్రశ్నించారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.

# పాఠశాలకు మైక్ సెట్ వితరణ...



**ఇల్లంతకుంట నవంబర్: 30 (మనవార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలో ఎస్సీ కాలనీ పాఠశాలలో సెల్ఫ్ ఇంట్రడక్షన్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ 20 వేల రూపాయల విలువగల అహూజా మైక్ సెట్ పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకటరమణ రెడ్డి,మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కిషోర్,యాస శైలజ-తిరుపతి,మాజీ సర్పంచ్ బిగుల్ల వనజ తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయుడు రాజు,అంగన్వాడి టీచర్ లక్ష్మీ,న్యాత అశోక్,సింగిల్ విండో డైరెక్టర్ కొమురయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం పేదలకు దుస్తులు పంపిణీ..



**జమ్మికుంట, నవంబర్ 30( మన వార్త):**

శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బచ్చు శివకుమార్ తండ్రి బచ్చు రాజా వీరు 50వ వర్ధంతి సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం స్థానిక శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం లో కుటుంబం సభ్యులు పేదలకు అన్న ప్రసాదన మరియు వస్త్ర దాన చేశారు. ఆడవారికి చీరలు, మగవారికి లుంగీలు100 మంది పేదలకు పంపిణీ చేశారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం




**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ శనివారం రోజున మున్సిపల్ కార్యాలయంలో సాధారణసమావేశంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన 19 అంశాలను గౌరవ పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులతో చర్చించి అన్ని అంశాలను ఆమోదం చేయనైనది అని మున్సిపల్ చైర్ పర్సన్ తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణములోని వివిధ వార్డులలో చేయవలసిన పలు అభివృద్ధి పనులపై సానిటేషన్ పరంగా చేయవలసిన పనులపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు,ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్ ,వైస్ చైర్మన్ బింగి మహేష్ , పాలకవర్గ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు, ఏఈ లు నరసింహస్వామి,నర్మద టీపి ఓ అన్సర్ ,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూకలమర్రి గ్రామంలో రైతులు ,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**-సీఎం రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం.....**

**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శీనన్న చిత్రపటాలకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారువేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు.. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు... కార్యక్రమంలోకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మాజీ ఎంపిటిసి శంకరవ్వ రాములు. శాఖ అధ్యక్షుడు పాలకుర్తి పరశురాం వంగపెల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్. రాజు సంజీవ్ ,సంపత్ , మల్లయ్య,శంకరయ్య రణధీర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా మందరాజు...



**ఇల్లంతకుంట నవంబర్: 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో సామాజిక ఉద్యమాల సూర్యుడు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారంగా శనివారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్,జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి,మాదిగ మండల ఇంచార్జి సావనపెల్లి రాకేశ్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మంద రాజు,ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సావనపెల్లి శంకర్,ఉపాధ్యక్షులుగా పట్నం మహేందర్,సావనపెల్లి నాంపెల్లి,కాసుపాక సురేష్,మాదిగ సంయుక్త కార్యదర్శులుగా మంద అజయ్,కడకుంట్ల రాజమల్లయ్య,మచ్చ దాసు,ప్రచార కార్యదర్శులుగా కోలాపురం మహేష్,కాసుపాక క్రిష్ణకాంత్,సలహదారులుగా గన్నేరం మల్లయ్య,తడ్కపెల్లి భూమయ్య,పసుల వెంకటి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మంద రాజు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తున్న తరుణంలో మనమందరం ఒక్కతాటిపై వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎ,బి,సి,డి వర్గీకరణ సాధించేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పండుగ కార్యక్రమాన్ని వీక్షించిన నాయకులు..



**హుజూరాబాద్, నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి):**

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ లో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతుల పండుగ" కార్యక్రమాన్ని "తెలంగాణ ప్రభుత్వం రైతు-నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హుజురాబాద్ రైతు వేదికలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, లంకదాసరి లావణ్య, మేకల తిరుపతి, యేముల పుష్పలత, సందమల్ల బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారి సదానందం, తునికి రవి, పెరుమ%శీ%డ్ల భిక్షపతి, దుబాసి బాబు, సమ్మెట సంపత్, యండి చాంద్ పాషా, లోకిని రాజుతో పాటు అగ్రికల్చర్ అధికారులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడూరు స్వామి రెడ్డి, గంటా కిరణ్ రెడ్డి ,పుల్ల రాధ, కడారి తిరుమల, సొల్లు సునిత, బుర్ర రేణుకా, నర్సింగ్, ఏనుగు తిరుపతి రెడ్డి, ఉడుత ప్రణయ్, మేకల రాజ్ కుమార్, చిదురాల సునిత తదితరులు పాల్గొన్నారు.

# మధ్య మానేరు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి...



**-కారిడార్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...**

**-బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్...**

**బోయినపల్లి నవంబర్ 30 ( మనవార్త ప్రతినిధి జయరుపు శ్రీధర్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో మధ్య మానేరు భూములు కోల్పోయిన,రైతులకు, మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఇక్కడ ఈ ప్రాంతంలో కారిడార్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానాలో భాగంగా హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తిగా వస్తున్న సందర్భంలో ఇప్పటికీ ఆ కారిడార్ కు సంబంధించిన విధి విధానాలు, రూపకల్పన చర్యలో భాగంగా ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ఎక్కడ కనబడడం లేదు, మరి మధ్య మానేరు భూములు ఇచ్చి, సర్వం కోల్పోయి ఉపాధి లేక ఎప్పుడు పని దొరుకుతుందో తెలియని అయోమయ స్థితిలో అక్కడి ప్రజానీకం, అలాగే చదువుకున్న యువకులకు ఉపాధి లేక చదివిన చదువుకు అర్థం లేక కూలినాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మరి ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మధ్యం మానేరు నిర్వహిస్తులకు అండగా నిలబడి కారిడార్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే మధ్య మానేరు నిర్వశితులలో ఇల్లు లేని వారిని గుర్తించి పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మండల సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు మధ్య మానేరు నిర్వాసితులు సింగిరెడ్డి శంకర్, కడదుల రవి, అనుముల రవి, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించిన భీమారం కబడ్డి క్రీడాకారుల బృందం



**హన్మకొండ నవంబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ అజీజ్ ఖాన్ గారు రెండవ సారి ఎన్నికైన సందర్భంగా శనివారం 55వ డివిజన్ భీమారంలో నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సరిపడా పుస్తకాలు అందిస్తూ వారికి తోడ్పడాలని తెలిపారు మరియు కబడ్డి అసోసియేషన్ బాధ్యులుగా కబడ్డి క్రీడాకారులకు తోడ్పాటునందించి, భవిష్యత్తులో మరింత మందిని క్రీడాకారులను తయారు చేస్తూ.. క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కబడ్డి అసోసియేషన్ హన్మకొండ జిల్లా సెక్రటరీ ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కుమార్, జాతీయ స్థాయి కబడ్డి క్రీడాకారులు చెట్లపెల్లి లింగమూర్తి,సంగాల విక్టరీ బాబు,ఆకుల కుమార్, పల్లపు కిషన్,సంగాల రాజు,జక్కుల రాజు,అటికం శ్రావణ్,పల్లపు రవికుమార్,చింతల నరేష్,బర్ల రేవంత్ మరియు కబడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిధులు




**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**-రూ. 2 కోట్ల 85 లక్షలతో పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన...**
**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**తంగళ్లపల్లి, నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ హెచ్ పీ పెట్రోల్ పంపు నుంచి మండేపల్లి మల్లుపల్లె వరకు బీటీ రోడ్డుకు సీఆర్ ఆర్ నిధులు 2 కోట్ల 25 లక్షల రూపాయలు, ఆర్%డ%బి రోడ్డు నుండి ఆశ్రమం వరకు రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు కాగా పనులకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం విప్ మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల సీఆర్ఆర్ నిధులు రూ.18 కోట్లతో జిల్లాలోని పలు చోట్ల రోడ్లకు మంజూరు చేసి, పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.వృద్ధులకు ఆత్మీయ పలకరింపుతంగళ్లపల్లి మండల కేంద్రంపరిధిలోని ఓ వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. తంగళ్లపల్లిలోని లగిశెట్టి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమం కొనసాగుతుండగా, విప్, కలెక్టర్ కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆత్మీయంగా పలుకరించి, యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సంతోషిమాత ఆలయంలో పూజలు చేశారు.

## తహాశీల్దార్ ఆఫీస్ ఎదుట ఘర్షణ..



**-భూవివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది...**
**- ఘర్షణలో భాగంగా పలువురికి గాయాలయ్యాయి ...**

**ఎల్కతుర్తి నవంబర్ 30( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**

ఎల్కతుర్తి తహాశీల్దార్ ఆఫీసు ఎదుట ఓ భూవివాదంలో ఇరువర్గాలు వారు శనివారం కొట్టుకున్నారు. ఈ ఘర్షణలో 8 మందికి గాయాలు కాగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక ఆనందం అనే వృద్ధుడి తల పగిలి పరిస్థితి విషమంగా ఉండటంతో 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆనందం తన భూమిని మారుపాక రాధికకు రిజిస్ట్రేషన్ చేస్తుండగా ఉప్పలమ్మ వర్గీయులు అడ్డుకున్నారు. ఈ మేరకు తహశీల్దార్ జగత్ సింగ్ వివరాలు తెలిపారు.

## సాగు సంక్షేమానికి అన్ని చర్యలు



**-రైతు పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రాష్ట్రంలో సాగు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించగా వీడియో కాన్ఫరెన్స్లో వేములవాడ పరిధిలోని హనుమాజీపేట రైతు వేదిక నుంచి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. వ్యవసాయం సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేలా అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు దాదాపు 21 వేల కోట్ల రైతుల రుణాన్ని మాఫీ చేసి చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు తెలిపారు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో వారి ధాన్యం సేకరిస్తుందని రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు సన్న రకం దాన్యం సాగుచేసిన రైతులకు అదనంగా 500 రూపాయలు క్వింటాలుకు అందజేస్తుందని తెలిపారు తీసి ఆధ్వర్యంలో సీసీఐ ఆధ్వర్యంలో జిల్లాలు ఐదు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. వర్షాలతో నష్టపోయిన పంట నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందజేసిందని తెలిపారు. ఇక్కడ వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చమంటే అక్రమ అరెస్టులపల్లె తిరుపతి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు



**నవంబర్ 30 మన వార్తా ప్రతినిధి**

మిడ్జిల్ మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలు ఆరు గారడీలే అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని బి జె వై ఎమ్ జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి అన్నారు.పాలన గాలికి వదిలేసి ప్రశ్నించిన ప్రతిపక్ష పార్టీలను అరెస్టులతో అక్రమ కేసులతో ముందస్తు నిర్బంధనలు విధిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కాలి అనుకోవడం దుర్మార్గమైన హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రశ్నించే గొంతుకులను అణిచివేయడమేనా మీ ప్రభుత్వ విధానం, మీ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదు మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బి జె వై ఎమ్ యువ నాయకులం పోరాడుతూనే ఉంటాం.రైతులకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు పరచకుండా రైతు పండుగలు చేసుకోవడం రైతులను మోసం చేయడమేఅవుతుంది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు మీకు కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బండి భాస్కర్, రమేష్ గౌడ్, యాదయ్య, నవీన్, చంద్రశేఖర్,శ్రీకాంత్, రాము నరేష్ అజయ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో సంతోషం



**-హసన్ పర్తి మండలంలో రైతుల సంబరాలు..**

**హసన్ పర్తి నవంబర్ 30(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతుందని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం హసన్ పర్తి మండలంలోని భీమారం రైతు వేదికలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.2 లక్షల రుణమాఫీతో పాటు, రైతు పండించిన సన్న వడ్లకు క్వింటాకు రూ.500/- బోనస్ రైతుల అకౌంట్ లలో జమ అవుతున్నాయని తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నందుకు తెలంగాణలో ప్రతి రైతు పండగ వాతావరణంతో సంతోషంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పెగడపల్లి సొసైటీ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాసరెడ్డి,ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జాడి రాజీవ్ గాంధీ , గౌరీ రాజిరెడ్డి , పల్లె దయాకర్,కాంగ్రెస్ నాయకులు బుర్ర సారంగపాణి , కనపర్తి కిరణ్,రేణిగుంట్ల అశోక్,వీసం సురేందర్ రెడ్డి,ఎర్ర ప్రకాష్, బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వీరబోయిన తిరుపతి, రవి,చంటి రెడ్డి,కుమార్ , గోవర్ధన్ ,బుచ్చిరెడ్డి,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం డిసెంబర్ నెల 9తో ముగింపు



**-ఎస్, రాజేశ్వర్ వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి.....**

**వేములవాడ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఎస్.రాజేశ్వర్ ,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ఇప్పటి వరకు నియోజకవర్గం లో 3098 మంది పట్టభద్రులుగా,168 మంది టీచర్స్ గా నమోదైనారని ఆర్డీఓ తెలిపారు.ఎమ్మెల్సీ పట్టభద్రుల, టిచర్స్ ఓటరు నమోదు గడువు డిసెంబర్ 9 వ తేది వరకు ఉన్నందున, హర్హులైన పట్టభద్రులు,టీచర్స్ ఓటరు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ పట్టభద్రులను,టీచర్స్ ను కోరారు.ఈ సంవివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి.నిత్యానందరావు కాంగ్రెస్, పోలాస నరేందర్ బి.అర్.ఎస్, పిస్నింటి హన్మాండ్లు బి.జే.పి, సిహెచ్, రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మున్సిపల్ కమీషనర్ జి .అన్వేష్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సాయం అందజేత




**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.....**

**వేములవాడ నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

పేదింటి ఆడపిల్ల పెళ్లి అంటే ఎన్ని ఉన్నా తక్కువే. అలాంటిది తండ్రి లేని పేదింటి అమ్మాయి వివాహం చేయాలి అంటే ఆ కన్నతల్లికి ఎన్నికష్టాలో
చి.ల.సౌ.యాద ప్రసన్నలక్ష్మి వివాహం డిసెంబర్, 5న సంగుపల్లి గ్రామంలో అబ్బాయి వారి ఇంటివద్ద జరగనుంది. అమ్మాయి వారి ఆర్థిక స్థితిగతులు బాగాలేని కారణంగా అబ్బాయి వారే గొప్ప మనస్సుతో పెళ్ళి ఖర్చులు పెట్టుకుని పెళ్లిచేసుకోనున్నారు. అమ్మాయి తల్లి ధనలక్ష్మి మీవంతు ఏదైనా పేదింటి అమ్మాయి పెళ్లికి సహకారం అందించండి అని కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియూ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా 24 గంటల్లోపు దాతలు స్పందించి 15,501/ రూపాయలు అందించడంతో ఇట్టి డబ్బులను మరియూ చక్రవర్తుల హరిప్రియ శ్రీనివాస్ దంపతులు అందించిన పట్టుచీర, 25కిలోల బియ్యం అమ్మాయి తల్లి యాద ధనలక్ష్మికి అందజేయడం జరిగిందని ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహకారం అందించేవారు ట్రస్టు ఫోన్ పే / గూగుల్ పే నం.89855 88060 నంబరుకు అందించాలని, మనవాతా దృక్పథంతో అమ్మాయి పెళ్లికి సహకారం అందించిన దాతలకు ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, నక్క వేణు, చల్ల సత్తయ్య పసుల శ్రీనివాస్, నంది సాయికుమార్, చక్రవర్తుల హరిప్రియ శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.

## పట్టువదలని విక్రమార్కుడిలా కర్తాల్ మాజీ జెడ్పిటిసి దసరత్ నాయక్



**నవంబర్ 30 మన వార్త ప్రతినిధి**

లగచర్లలో ఫలించిన గిరిజన పోరాటం మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్ కర్తల్ మండల కేంద్రం లో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్లలో గిరిజనులు పోరాడిన పోరాటానికి ఫలితం లభించిందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు.మా భూములు మాకు కావాలని లగచర్ల గిరిజనుల పోరాటానికి రేవంత్ సర్కార్ దిగివచ్చి ఫార్మా కోసం భూసేకరణ రద్దు చేస్తున్నట్టు ప్రకటించిందని తెలిపారు.లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామ ప్రజల పోరాటానికి ఫలితం లభించిందని తెలిపారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని తెలిపారు.మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ప్రజలను ఇబ్బంది పెడితే కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ఆరు గారిడీల ఉన్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మాత్రమే ఇప్పటివరకు అమలులో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఏది ఏమైనా లగచర్లలో గిరిజనుల సమిష్టి కృషి వల్ల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చిందని ఫార్మా కోసం సేకరిస్తున్న భూసేకరణ ఆపిందని ఆయన అన్నారు.

## జనహృదయ నేత జగపతిరావు పేరు మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలి...



**-ప్రజలు స్మరించుకునేలా జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం లికేటాయించాలి..**

**కరీంనగర్ నవంబర్ 30 ( మన వార్త ప్రతినిధిదెబ్బట్టి ప్రవీణ్ )**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికికి వెలిచాల సాధన సమితి నేతల వినతిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని విప్ ఆది శ్రీనివాస్ హామీ జగపతిరావు పేరిట రెండు అంశాలు నెరవేరేలా కృషి చేస్తాం.ప్రజాసేవయే పరమావధిగా పనిచేసి ఎంతో కీర్తి ప్రతిష్టలు గడించిన జనహృదయనేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టేలా కృషి చేయాలని కోరుతూ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్లలో శనివారం వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా పేదలు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి కృషిచేసిన జగపతిరావు సేవలను ప్రజలు స్మరించుకునేలా కరీంనగర్ నగర పరిధిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సైతం జగపతిరావు పేరిట ఈ రెండు అంశాలు అమలయ్యేలా తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేనివి




**-ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి పదవి విరమణ...**

**గంభీరావుపేట్ నవంబర్ 30 (మన వార్త ప్రతినిధి )**

గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో గత రెండు సంవత్సరాల నుండి ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన ప్రభాకర్ రెడ్డి శనివారం రోజున పదవి విరమణ పొందారు. ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఎస్సై శ్రీకాంత్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, జనార్దన్ రెడ్డి, జంపన్న, శ్రీనివాస్, రాజు, నరేష్ మల్లేశం తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.